# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vntelugudaily@gmail.com



సంపుటి : 3 | సంచిక : 98 | శుక్రవారం 13 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri








# కూలిన విమానం...

- విమానంలో ఉన్న 241 మంది దుర్మరణం..!
- 229 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు మృతి
- 10 మంది విమాన సిబ్బంది మృతి
- 20 మంది మెడికల్ స్టూడెంట్స్ మృతి!
- ఎయిరిండియా ప్రమాదంలో మృత్యుంజయుడు
- ఒక ప్రయాణికుడు బతికే ఉన్నాడని ప్రకటించిన సీపీ
- 11ఏ సీటులో ఉన్న వ్యక్తి బతికాడంటున్న పోలీసులు
- ఆలస్యంగా గుర్తించిన పోలీసులు..
- రమేష్ విశ్వాస్ కుమార్‌గా గుర్తింపు

2

## ఎయిరిండియా నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా?
మెయింటెనెన్స్ లోపంతో ప్రమాదం జరిగిందనే అనుమానం



## కనిపించని 'ఉగ్ర'భయం..
- ఆమర్‌నాథ్ యాత్రకు దరఖాస్తుల వెల్లువ
- ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు
- ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ



- మీ నిజాయితీయే.. మీ విలువైన ఆస్తి
- ఆర్థిక ఆరోగ్య భద్రత సీయేల చేతుల్లోనే ఉంది
- చార్టెడ్ అకౌంట్లకు కేంద్రంగా హైదరాబాద్
- సీయే విద్యార్థుల జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్

తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా, హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీయే విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీయే విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీయే కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారతదేశ ఆర్థిక, - మిగతా3లో



## సన్నబియ్యం ఎఫెక్ట్.. రేషన్ షాపుల్లో నో స్టాక్
- చక్కర్లు కొడుతున్న కార్డుదారులు
- సన్నబియ్యం కోసం ఎదురుచూపులు
- పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు

హైదరాబాద్

రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు - మిగతా3లో



## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు
- బాధ్యులను ఉపేక్షించేది లేదు
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు.



## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం
- ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ప్రసంగించాలని పిలుపు
- ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది.
- భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్' అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది.
- భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన
- విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- తాను ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నా..





## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..
- ట్రంప్ చెప్పినా వెనక్కి తగ్గబోం: నెతన్యాహు
- ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం
- ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది
- ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్
- సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించింది
- ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చింది
- ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది.

హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇదే రోజు సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించిందని.. ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చిందన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇదంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరి ఆ ట్వీట్ ఏంటంటే.? 'సరిగ్గా 50 సంవత్సరాల క్రితం, జూన్ 12, 1975న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది. తదనుగుణంగా - మిగతా3లో

# కూలిన విమానం..

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం..**
**జనావాసాల్లో కూలిన ఎయిర్ ఇండియా ఫ్లైట్**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు.

**కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం.

ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



**ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు..**

గాంధీనగర్: ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు. అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే సీటు ఏ11 ప్రయాణికుడు నడుచుకుంటూ బయటకు వచ్చినట్లు పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రయాణికుడు 38ఏళ్ల రమేష్ పటేల్ అని తెలుస్తోంది. విమానం కూలిన తర్వాత ఎమర్జెన్సీ గేటు నుంచి భయటకు వచ్చినట్లు అహ్మదాబాద్ పోలీసులు ఆలస్యంగా గుర్తించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడ్డాడని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ చెప్పారని ఏఎన్ఐ నివేదించింది. 11%ూ% సీటులో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ప్రయాణికుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. అయితే, మరణాల సంఖ్య గురించి స్పష్టత ఇవ్వలేదు. కానీ నివాస ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది'అని మాలిక్ అన్నారు.

**కేంద్రం హెచ్చరికను పెడ చెవిన పెట్టి..**
**242 మంది మృతికి ఎయిరిండియానే కారణమా?**

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీతో సహా 242 మంది ప్రయాణికులు మరణించిన జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. మరణాలపై కేంద్రం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ విమాన ప్రమాదానికి కారణం ఎయిరిండియా?నిర్లక్ష్యమేనని తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం కూలిన విమానం ఇప్పటికే గతంలో పలు మార్లు మొరాయించింది. గత డిసెంబర్‌లో ఇదే ఫ్లైట్‌లో పొగలు కమ్ముకున్నాయి. గతవారం ఇదే విమానం ప్యారిస్ వెళ్తుండగా మొరాయించడంతో పైలెట్ షార్జాలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వరుస ఘటనలపై విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానానికి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పట్టించుకోలేదని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గురువారం మధ్యాహ్నం 1.38 నిమిషాలకు 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో బోయింగ్ 787-7 డ్రీమ్ లైనర్ విమానం బయల్దేరింది. అయితే ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే.. 1.43ని. ప్రాంతంలో విమానం ప్రమాదానిక గురైంది. సుమారు 825 అడుగుల ఎత్తులో క్రాష్ ల్యాండ్ అయ్యింది. నేరుగా ఓ చెట్టును ఢీ కొట్టి జనావాసాలపై పడింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే.. అదీ ఎయిర్‌పోర్ట్ పరిధిలోనే ప్రమాదానికి గురైనట్లు డీజీసీఏ ప్రకటించింది. విమానంలో ఉన్న మొత్తం 242 మంది మృతి చెందినట్లు సమాచారం. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు,10 మంది విమాన సిబ్బంది మృత్యువాత పడ్డారు. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు,ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు.

**కూలిన విమానం..**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం 110 మంది ప్రయాణికులు మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఎయిర్ పోర్టు నుంచి బయల్దేరని ఎయిరిండియా విమానం మేఘాని నగర్‌లోని బీజే ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కూలింది. ఈ విమాన ప్రమాదంలో 20మంది వైద్య విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది. భోజనం సమయం కావడంతో హాస్టల్‌లోనే పీజీ వైద్య విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

**జెరుసలేం:** పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు



తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు. ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది. అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోలన నెలకొంది.

# భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఇదో చక్కని అవకాశం: కెనడా

**కెనడా ప్రధాని మార్క్ కార్నే**

**టొరంటో:** అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవిధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో.. వాణిజ్య సంబంధాలను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత్ ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది. ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదిక అని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు.

“ కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ఓ ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నింటిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదునుపెడుతున్న నాయకులు ఈ



విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను” అని మనీందర్ మీడియాకు తెలిపారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్లు తెలిపారు. మరోవైపు కెనడా గడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు ఓ చక్కని వేదికని పేర్కొన్నారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. క్రమంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలోనే మనీందర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## కనిపించని ‘ఉగ్ర’భయం..



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్ముకశ్మీర్‌లో పర్యాటకం ఒక్కసారి స్తంభించిపోయింది. అప్పటికే విహారయాత్రలకు టికెట్లు బుక్ చేసుకున్న వాళ్లు చాలా మంది ప్రయాణాలు రద్దు చేసుకున్నారు. దీని ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న ప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్రపైనా పడుతుందని అంతా భావించారు. అయితే, అనుమానాలను పటాపంచలు చేస్తూ.. భారీ సంఖ్యలో యాత్రికులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. జమ్ముకశ్మీర్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమర్‌నాథ్ గుహకు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లాలి. దీనికి పహల్గాం ఓ బేస్ క్యాంప్‌గా ఉపయోగపడుతుంది. అక్కడికి చేరుకున్న యాత్రికులు కొద్దిసేపు సేదతీరి మళ్లీ ప్రయాణం ప్రారంభిస్తారు. అదే ప్రాంతంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడంతో యాత్రికుల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావించారు. అయితే, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 3న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమై ఆగస్టు 9న ముగుస్తుంది. గతేడాది 52 రోజుల పాటు యాత్ర జరగ్గా.. ఈ సంవత్సరం మాత్రం కేవలం 38 రోజుల్లోనే ముగియనుంది. పహల్గాం, బాల్‌తాల్ మార్గాల్లో యాత్రికులను అనుమతించనున్నారు. దాదాపు 5 లక్షల మందికిపై భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని శ్రీ అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్‌ఏఎస్‌బీ) అంచనావేస్తోంది. అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకోవడాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. దీనిని దర్శిస్తే సాక్షాత్తు పరమశివుడిని దర్శించుకున్నట్లేనని నమ్ముతారు.

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన



**ఢిల్లీ:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు విమాన ప్రమాదం జరిగిన వెంటనే హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారకర ఘటన అని మోదీ ట్వీట్ చేశారు. తాను ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షిస్తున్నానని,. బాధితులకు సహాయం చేస్తున్న మంత్రులు, అధికారులతో మాట్లాడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి**

విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందన్నారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్న ఆమె.. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుందన్నారు.

కాగా, ఈ రోజు గురువారం(జూన్ 12) అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 100 మందిపైగా దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు.

ఇది మాటల్లో వర్ణించలేని హృదయవిదారక ఘటన : మోదీ

ఇందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు, ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. విమాన ప్రమాద ఘటన తర్వాత పలు మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. :

## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “ప్రమాద ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం” అన్నారు.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు..
## వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం



ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

-మొదటిపేజీ తరువాయి

ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఎఅంఎ) నిలుస్తుంది అన్నారు. చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

**ఐసీఏఐ ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం**

1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజల నమ్మకానికి ఒక నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా 4.26 లక్షలకు పైగా సభ్యులు, దాదాపు పది లక్షల మంది విద్యార్థులతో మీరు ఒక బలమైన ఆర్థిక శక్తిగా మారారని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఇందులో హైదరాబాద్ బ్రాంచ్ పాత్ర మరింత విశిష్టమైనది 14,500 మందికి పైగా సభ్యులు, 31,000 మందికిపైగా విద్యార్థులతో ఇది ఎఅంఎ కి విలువైన ఆభరణంగా నిలిచింది మీరు కేవలం అంకెలు, సంఖ్యలు కాదు ఒక శక్తి, ఒక ఆశయం, ఒక ప్రతిభకు ప్రతీక అన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ కావడం అంటే పరీక్షలు పాస్ కావడమే కాదు ఇది నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వ వికాసాన్ని కలగలిపిన ఒక ప్రయాణం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఆర్థిక మంత్రిగా మీ వృత్తిపరమైన ప్రభావాన్ని ప్రతిరోజు చూస్తుంటాను చార్టెడ్ అకౌంట్ లు కేవలం అంకెలు సంఖ్యలు చూసేందుకే పరిమితం కారు మీరు నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూస్తారు ప్రమాణాలను పాటిస్తారు సంక్లిష్టతకు స్పష్టత తీసుకొస్తారని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సేవలందించే ప్రతిభావంతులైన వృత్తి నిపుణులను ఎఅంఎ తయారు చేయడం మనందరికీ గర్వకారణం అన్నారు.

సీఏ విద్యార్థులు కేవలం ఒక ఉద్యోగం కోసం సిద్ధం కావడం లేదు. మీరంతా భవిష్యత్తులో

వ్యాపారాలు, సంస్థలు, ప్రభుత్వాల ఆర్థిక ఆరోగ్యానికి బాధ్యత వహించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఒక చార్టెడ్ అకౌంటెంట్ బాధ్యతలు బ్యాలెన్స్ సీట్లకే పరిమితం కావు మీరు అభివృద్ధికి భాగస్వాములు, ప్రజల నమ్మకానికి రక్షకులు, నీటి నిర్వహణకు మార్గదర్శకులు అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.




ఈరోజు భారతదేశం ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న సమయంలో చార్టెడ్ అకౌంట్ లో పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బిజినెస్ రిఫార్మ్, స్టార్టప్ లకు చేయూత, ప్రజా ఆర్థిక వ్యవస్థల బలోపేతం ఇవన్నీ సీఏ ల పాత్రతోనే ముందుకు సాగుతాయి అన్నారు.

బ్లాక్ చైన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో కూడిన అకౌంటింగ్, డిజిటల్ పన్నుల వంటి అంశాల్లో పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో సమకాలీన పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని డిప్యూటీ సీఎం అం విద్యార్థులకు సూచించారు. మీ ప్రతిభను కేవలం సంపాదనకే కాకుండా సేవకు వినియోగించాలి, సోషల్ ఆడిట్లు చేయండి, చిన్న వ్యాపారాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం ఆశించారు.

**ఉద్యోగ దాతలుగా మారండి**

మీలో చాలామంది భవిష్యత్తులో సొంత సంస్థలు స్థాపిస్తారు. మీరు ఉద్యోగులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మారాలని కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని డిప్యూటీ సీఎం సీఏ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

కష్టపడి సాధించాల్సిన ఉన్నత మార్గాన్ని ఎంచుకున్నందుకు సిఏ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అం ప్రయాణం అంత సులభమైనది కాదు కానీ ఎంతో సార్థకమయింది, మీ విజయం కేవలం మీకు మాత్రమే చెందదు అది భారతదేశ పురోగతికి చేయూతనిస్తుందని, గొప్ప వృత్తి గౌరవాన్ని ఎప్పటికీ నిలబెట్టాలని తాను కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# గల్లీలో గలీజ్ దందాలు.. ఢిల్లీలో గులాంగిరి

**హైదరాబాద్ :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు.




బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీడీపీ ఎంపీలు వేల కోట్లు నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వేల కోట్లు, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఆరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## అందుబాటులోకి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేగంగా విస్తరించే నగరాల్లో దేశంలో ఒకటి. ఎవరు పాలకులున్నప్పటికీ హైదరాబాద్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. 1990వ దశకం నుంచి వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం కూడా విపరీతంగా పెరిగింది. జనాభా కూడా అదే సమయంలో అంచనాలకు మించి దాటేసింది. హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాలంటే అధికార పార్టీలకు పెద్ద టాస్క్ అని చెప్పాలి. అన్నింటికీ అనుకూలమైన నగరంతో పాటు కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగా ఉండటంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలకు చిరునామాగా మారడంతో హైదరాబాద్ కు రోజురోజుకూ జనం తాకిడి పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద అపార్ట్ మెంట్లు కూడా వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ప్రధాన ఆదాయంగా వేలాది మందికి మారింది. ఇక్కడ గజం ధర ఇరవై లక్షలకు పైమాటే వీటిపైనే ఎక్కువ ఫోకస్... అయితే గత కొద్ది రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డబుల్ బెడ్ రూంఇళ్లకు డిమాండ్ పెరిగింది. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన బిల్డర్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్లు చదరపు అడుగులను అనుసరించి ధరలు పలుకుతున్నాయి. ఏరియాను బట్టి ముప్ఫయి నుంచి ప్రారంభమై అరవై లక్షల రూపాయల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. అంటే ఒకరకంగా చూసుకుంటే చౌక ధరలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. 2023 సంవత్సరం వరకూ డబుల్ బెడ్ రూం ఇళ్లకంటే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు గిరాకీ ఉండేది. కానీ ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లకు డిమాండ్ పెరిగిందని రియల్టర్లు చెబుతున్నారు. . ప్రాజెక్టులు పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళ్లు మిగిలి పోవడం లేదని బిల్డర్లు చెబుతున్నారు. ట్రిపుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేయాలంటే కనీసం ఎనభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలకుపైగానే వెచ్చించి రావాల్సి ఉండటంతో నివాసం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మంది ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళుతున్నారని బిల్డర్లు కూడా అటు వైపు మొగ్గ చూపడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతుండటంతో వాటి ధరలను కూడా తగ్గించేందుకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడి పైన ఐదు నుంచి పది శాతం లాభం ఉండేలా చూసుకుని విక్రయిస్తున్నారు వాటికే డిమాండ్ అట చదరపు అడుగు లెక్కన... డబుల్ బెడ్ రూం ఇళ్లు 800 చదరపు అడుగుల నుంచి పదిహేను వందల చదరపు అడుగుల వరకూ ఉంటున్నాయి. చదరపు అడుగుకు ఇంత మొత్తం చొప్పున ప్రాంతాన్ని బట్టి బిల్డర్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఎక్కువగా ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. కొంపల్లి ప్రాంతానికి మెట్రో రైలు కూడా వస్తుందని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది సిద్ధపడుతున్నారు. మరో వైపు హయత్ నగర్ వైపు కూడా ఇలాంటి ఇళ్ల సంఖ్య ఎక్కువగా ఉంది. బోడుప్పల్ ప్రాంతంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ స్తబ్దుగా ఉండటంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను కొనుగోళ్లపై భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో వీటికి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గిరాకీ పెరిగింది.

## సన్నబియ్యం ఎఫెక్ట్.. రేషన్ షాపుల్లో నో స్టాక్

-మొదటిపేజీ తరువాయి

మూసి ఉంచారు. హైదరాబాద్ జిల్లాతో పాటు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు.

**సన్న బియ్యానికి పెరిగిన డిమాండ్**

ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2–3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని పౌరసరఫరాల శాఖ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్‌ను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. ‘ భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్’ అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్‌కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. “భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి” అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ‘భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు’ అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ఆమెను ఆరు సంవత్సరాల పాటు అనర్హురాలిగా తేల్చింది. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇది. కోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీలో ఫాసిస్ట్, నియంతృత్వ ప్రేరణలు మరింతగా పెరగడానికి దారితీసింది. దీని ఫలితంగా రెండు వారాల తర్వాత అత్యవసర పరిస్థితి విధించబడింది. అప్పటి నుంచి భారతదేశం ముందుకు సాగి తన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంది. అయితే, అధికారంలో ఉన్నవారు గతంలో చేసిన పాపాలను గుర్తుంచుకోవాలి. తద్వారా అత్యవసర పరిస్థితిని అమలు చేసిన వారిని వారి పనులకు జవాబుదారీగా ఉంచాలి’ అని కిషన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విజయ్ మాల్యా లెక్క సంగతేంటీ



**హైదరాబాద్ :** భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను ఈడీ, సీబీఐ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎఖఒ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో వి750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి వి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో వి2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు.

బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్.

ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా

బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం

అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

# అదిలాబాద్ జిల్లాలో పిడుగుల వర్షం








## రెండు మండలాల్లో ఎనిమిది మంది మృతి

## పిప్పిరి గ్రామంలో తీవ్ర విషాదం..

## ఒకే కుటుంబంలో తండ్రి, కూతురు మృతి

**వాస్తవ నేస్తం,అదిలాబాద్ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుల వర్షం ఎనిమిది మంది వ్యవసాయ కూలీలను పొట్టన పెట్టుకుంది. మరో పది మందిని ఆస్పత్రి పాలు చేసింది. జిల్లాలో గురువారం ఉరు ములు.. మెరుపులు.. ఈదు రు గాలులు.. పిడుగు లతో కూడిన వర్షం కురిసింది. బేల, గాదిగూడ మండ లాల్లో పిడుగులు పడ్డాయి. గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో తండ్రి, కూతురు చనిపోయారు. ఇదే గ్రామానికి చెందిన మరో నలుగురిని పిడుగు పొట్టన పెట్టుకుంది. బేల మండలంలోనీ సాంగిడి గ్రామంలో గెడం నందిని (45) సొన్ కాస్ గ్రామంలో కోవ సునీత (38) అనే మహిళ కూలీలు పిడుగు పాటు గురై మృతి చెందా రు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి.

**పిప్పిరి లో విషాద ఛాయలు..**

కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదిగూడ మండలం పిప్పిరి గ్రామానికి చెందిన పెందుర్ మనోహర్ (49), అతని కూతురు పెందుర్ సంజన (15), గ్రామానికి చెందిన సిడాం రంభ బాయి, భీం బాయి తో పాటుగా మరో 5గురు కూలీలు గురువారం వ్యవసాయ పనులకు వెళ్లారు. పనులు చేస్తున్న సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం జోరుగా కురుస్తున్న నేపథ్యంలో వారంతా చేనులో ఉన్న గుడిసెలోకి వెళ్ళారు. వారు తలదాచుకున్న గుడిసె పై ఒక్కసారిగా పిడుగు పడింది. సిడాం రంభ బాయి, భీం బాయి, పెందుర్ మనోహర్, పెందుర్ సంజన సంఘటన స్థలంలోనే కన్ను మూసారు. పిడుగు పాటు ప్రమాదంలో గాయ పడ్డ వారిని 108కి సమాచారం అందించారు. వారిని అదిలాబాద్ రిమ్స్ తరలిస్తున్న క్రమంలో మరో ఇద్దరు మృతి చెందారు. అందరిది ఒకే గ్రామం కావడం.. ఈ ఘటనలో తండ్రి, కూతురు మరణించడంతో గ్రామం లో తీవ్ర విషాదం అలుముకుంది. ఇరు కుటుంబాల్లో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. రెండు మండలాల్లోని ఆయా గ్రామాల్లో పిడుగు పాటుకు గురైన వారందరూ గిరిజనులు.

# బడుగుల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** బడుగు, బలహీనవర్గాల ఆత్మగౌర వం నిలబడే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ (బి) గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి నూతన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసారు. లబ్ధిదారులకు ఆయన ప్రోసి డింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పొరపాట్లు చాలా జరిగాయని, ప్రజా ప్రభుత్వ పాలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా లబ్ధిదారులు స్వేచ్ఛగా మధ్య దళారులు లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా సహా యం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందజేస్తుందని చెప్పారు. త్వరలోనే గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రత్యేక కోట కింద ఇంది రమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క చొరవతో రెండో విడతలో దన్నూర్ బి గ్రామం తో పాటు బోథ్ నియో జక వర్గానికి మరింత మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, కారోబారి సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.



# రామాలయం ఫౌండేషన్ జాతీయ చైర్‌పర్సన్ పూనమ్ మిశ్రా

**హైదరాబాద్ :** ఐక్యత, నిస్వార్థ సేవ మరియు ప్రపంచ శాంతిని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక ప్రధాన చొరవలో, మాతృదేవోభవ సత్సంగ్‌తో కలిసి రామాలయం ఫౌండేషన్ దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ఉద్యమం సత్సంగ్‌లు మరియు సమాజ ప్రచారం ద్వారా దేశవ్యాప్తంగా మానవతావాదం మరియు సామాజిక సంక్షేమ స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. హైదరాబాద్ పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడిన రామాలయం ఫౌండేషన్ జాతీయ చైర్‌పర్సన్ శ్రీమతి పూనమ్ మిశ్రా, కరుణామయ సమాజాన్ని నిర్మించడంలో సామూహిక స్పృహ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తన జాతీయ పర్యటనలో భాగంగా, ఇబ్రహీంపట్నంలోని వినోబా నగర్‌లో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ నిర్వహిస్తున్న అందుల ఆశ్రమాన్ని ఆమె సందర్శించారు. ఆశ్రమం మరియు దాని నిర్వాహకుల కృషిని ఆమె ప్రశంసించారు మరియు ఆశ్రమ అభివృద్ధికి ఆమె నిరంతర మద్దతును హామీ ఇచ్చి, నివాసితులకు పండ్లు పంపిణీ చేశారు. జూన్ 7న శ్రీశైలంలో జరిగిన విజయవంతమైన మాతృదేవోభవ సత్సంగ్‌కు సహకరించిన వారందరికీ మిశ్రా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, దీనిని ఒక ఆధ్యాత్మిక మైలురాయిగా అభివర్ణించారు. రాబోయే ప్రణాళికలను ప్రకటిస్తూ, భారతదేశంలోని అత్యంత పవిత్రమైన యాత్రా కేంద్రాలలో రెండు అయిన కాశీలోని నమో ఘాట్ మరియు రామేశ్వరంలో త్వరలో ప్రధాన ఆధ్యాత్మిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో శాంతి మరియు సేవ యొక్క సందేశాన్ని మరింతగా విస్తరించడానికి రూపొందించబడ్డాయి అని ఆమె అన్నారు. అదనంగా, సామాజిక అభ్యున్నతి కోసం ఫౌండేషన్ యొక్క విస్తృత లక్ష్యంలో భాగంగా విద్యా సహాయాన్ని నిర్ధారించడం, పేద విద్యార్థులకు మద్దతు ఇవ్వడంలో రామాలయం ఫౌండేషన్ యొక్క నిబద్ధతను ఆమె ధృవీకరించారు. భారతదేశం యొక్క భావోద్వేగ మరియు సాంస్కృతిక నిర్మాణాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ ఆధ్యాత్మిక ఉద్యమాన్ని దేశంలోని ప్రతి మూలకు తీసుకెళ్లాలనే సంకల్పంలో రెండు సంస్థలు ఐక్యంగా ఉన్నాయని మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షుడు కె.బి. శ్రీధర్ అన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచాలి..

### రాష్ట్ర పర్యవేక్షకులు జాయింట్ సెక్రటరీ భీం సింగ్

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిష న్లను భారీగా పెంచడానికి అధ్యాపకులు, సిబ్బంది అందరూ సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర పర్యవేక్షకులు జాయింట్ సెక్రటరీ భీం సింగ్ (టీ ఎస్ బీఐ) అన్నారు. గురువారం ఇచ్చోడ ప్రభుత్వ జూని యర్ కళాశాలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసుతులు, సౌకార్యాల గురించి అవగాహన కల్పించాలని ఆయన అధ్యాపకులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రభు త్వ కళాశాల నుండి చేర్పించాలని పేర్కొన్నారు. అడ్మిషన్లు పెంచడానికై ప్రిన్సిపల్, అధ్యాపకులకు ఆయన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్య క్రమ%శీ% ఆదిలాబాద్ డీఐఈవో జాదవ్ గణేష్ కుమార్, ప్రిన్సిపల్ బీ. శంకర్, అధ్యాపకులు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులంలో 16 న స్పాట్ అడ్మిషన్లు



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** రాష్ట్ర గురుకుల కార్యదర్శి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఈనెల 16 న ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాగి. గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఇచ్చోడ లో విలేకరులతో మాట్లాడారు. విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 10, బైపీసీ గ్రూపులో 10 చొప్పున మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్టీ విద్యా ర్థులు ఈ నెల 16 న ఒరిజినల్ సర్టిఫికెట్లతో 10 గంట లకు కళాశాలలో కౌన్సిలింగ్ కు హాజరు కావాలని పేర్కొన్నారు. ఎస్టీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యా బోధన, మధ్యాహ్న భోజ నం, ఉచిత పుస్తకాలు అందజేయడం జరుగుతుంద ని జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా జడ్పీ పాఠశాలలో కొత్త అడ్మిషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, మెరుగైన మౌలిక వస్తువుల కల్పన కోసం కృషి చేస్తామని తెలి పారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్త కాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండ లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిభిరం.



**వాస్తవ నేస్తం,పోతంగల్ :** పోతంగల్ మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో స్టార్ హాస్పిటల్ వారిచే గురువారం రోజున ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్, గ్రామములోని 65 మంది రోగులకు ఆరోగ్య తనిఖీ చేసి వారికి ఉచితంగా ఔషధాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పూర్ల ప్రతాప్,గుంటుకు శ్రవణ్,వడ్ల సురేష్,వడ్ల సాయిలు, బీ.గోపి, మల్లేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని బస్సులు

## రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

**సిద్దిపేట :** పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల యొక్క పూర్తి డాక్యుమెంట్లు పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చాన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com